ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
19-11-2024
మంగళవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 74 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



2 లో

## నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవం..

**వరంగల్‌లో భారీ ఏర్పాట్లు**

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ 7న వచ్చింది. అదే రోజున సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అంటే.. 2024 డిసెంబర్ 6తో సంవత్సరం పూర్తవుతుంది.**

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడే వార్షిక విజయోత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా.. వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల కేంద్రాల్లో భారీ బహిరంగ సభలు జరగబోతున్నాయి. ఇవాళ వరంగల్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది. హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ...మిగతాది 2 లో

## మహారాష్ట్రలోనే అత్యధికంగా రైతుల ఆత్మహత్యలు

పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక విజయగాథ (సక్సెస్ స్టోరీ) లేదు.. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని అన్నారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారు..

## 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిత' అన్నదే మూలమంత్రం



- గ్లోబల్ సౌత్‌ను పట్టించుకోవాలి
- ఏ చర్చలకైనా అప్పుడే సార్థకత
- జీ20 శిఖరాగ్ర సదస్సులో మోదీ

**జయభేరి, రియో డిజనిరో:**

ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల కమ్ముకున్న యుద్ధ మేఘాలు దక్షిణార్ధ గోళ (గ్లోబల్ సౌత్) దేశాలను అతలాకుతలం చేస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఫలితంగా ఆహార, ఇంధన, ఎరువుల సంక్షోభాలతో అవి సతమతమవుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. వాటిని తక్షణం పరిష్కరించడంపై జీ20 కూటమి ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ''గ్లోబల్ సౌత్ సవాళ్లు, అవసరాలకు ముందుగా పెద్దపీట వేయాలి. అప్పుడు మాత్రమే జీ20 జరిపే ఏ చర్చలైనా, తీసుకునే ఏ నిర్ణయాలైనా ఫలవంతం అవుతాయి'' అని స్పష్టం చేశారు. రెండు రోజుల జీ20 శిఖరాగ్ర సదస్సు బ్రెజిల్‌లోని రియో డిజనిరోలో సోమవారం మొదలైంది. తొలి రోజు సదస్సును ఉద్దేశించి 'ఆకలి, పేదరికంపై పోరుసోషల్ ఇంక్లూజన్' అంశంపై మోదీ ప్రసంగించారు. గ్లోబల్ సౌత్ సమస్యలు, సవాళ్లను ప్రధానంగా ప్రస్తావించారు. ప్రజా ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ గతేడాది ఢిల్లీలో జరిగిన జీ20 సదస్సులో పలు నిర్ణయాలు తీసుకున్న వైనాన్ని గుర్తు చేశారు. ''గ్లోబల్ సౌత్‌కు ప్రాధాన్యం పెంచే చర్యల్లో భాగంగా ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20లో శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ ఢిల్లీ శిఖరాగ్రం నిర్ణయం తీసుకుంది. అన్ని దేశాలనూ కలుపుకునిపోయేలా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు ప్రాథమ్యమివ్వాలని నిర్ణయించింది. 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిత' అన్నదే మూలమంత్రంగా సదస్సు జరిగింది. ...మిగతాది 2 లో

## మళ్లీ హైడ్రా దూకుడు



**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 18:**

అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపింది హైడ్రా. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో ఇబ్బడిముబ్బడిగా వెలిసిన అక్రమ కట్టడాలపై ఫోకస్ చేసింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీలో అక్రమ నిర్మాణంపై కొరడా ఝులిపించింది.సర్వే నంబర్ 848 రోడ్డును ఆక్రమించి నిర్మించిన భవనాలను కూల్చివేసింది. రెండు వారాల కిందట నోటీసులు ఇచ్చినప్పటికీ ఇళ్లను తొలగించకపోవడంతో హైడ్రా సీరియస్ అయ్యింది. ఈ క్రమంలో భారీ యంత్రాలతో వాటిని కూల్చివేసింది.అమీన్‌పూర్ మున్సిపాలిటీ ...మిగతాది 2 లో



## పేదల ఉసురు వద్దు రేవంత్

### లగచర్ల బాధితులను కలిసిన జాతీయ ఎస్టీ కమిషన్

**సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులతో బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ మాట్లాడారు. రైతులను పరామర్శించారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమంటూ.. ఎనిమిది నెలలుగా రైతులు ఆందోళన చేస్తున్నారని ఎంపీలు వ్యాఖ్యానించారు.**

**జయభేరి, మహబూబ్ నగర్, నవంబర్ 18:**

బలవంతంగా భూములు లాక్కుంటామంటేనే రైతులు ఆగ్రహించారని చెప్పారు. 'లగచర్ల ఘటనకు పోలీసుల వైఫల్యమే కారణం. ఘటనలో కాంగ్రెస్‌కు చెందినవారిని వదిలేశారు. లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలి. రేవంత్‌కు ప్రజల కంటే ఫార్మా కంపెనీ ముఖ్యమా. రేవంత్ కొడంగల్ వాసి కాదు.. వలస వచ్చారు. కాంగ్రెస్ వాళ్లే ఈ దాడులు చేయించారు. ఈ ఘటనపై పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్ వేస్తాం. ...మిగతాది 2 లో

## జమిలి వచ్చినా కలిసే బరిలోకి..




- కూటమి కలకాలం
- తేల్చేసిన చంద్రబాబు

కూటమి ప్రభుత్వం లో శాంతి భద్రతలు క్షీణించాయని అదే ప్రభుత్వం లోని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేసినా..అక్కడక్కడా కొన్ని జిల్లాల్లో టిడిపి, జన సేన శ్రేణులు మధ్య అంతర్గత కుమ్ములాటలు సాగుతున్నా... వంటి ఘటనలపై టిడిపి శ్రేణుల్లో కొంతకాలంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. క్షేత్రస్థాయిలో టీడీపీ నాయకులకు, ఎన్డీయే కూటమిలో ఉన్న జనసేన, బీజేపీ నాయకులకు మధ్య వివా దాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కారణాలు ఏవైనా.. నాయకులు మాత్రం నిప్పులు చెరుక్కుంటు న్నారు. కూటమి నేతలు తమ పదవులు తన్నుకు పోతున్నారని టీడీపీ నాయకులు, టీడీపీ ...మిగతాది 2 లో




## శభాష్.. నర్సమ్మ..!

- పరీక్ష బందోబస్తులో పసికందుకు ఆలనా
- ఎగ్జాంకు వచ్చిన తల్లికి సాయం
- మహిళా కానిస్టేబుల్ సేవకు ప్రశంసలు

**జయభేరి, తాండూరు :**

గ్రూప్ 3 పరీక్ష రాసేందుకు వచ్చిన బాలింతకు పరీక్షా కేంద్రంలో విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ సాయం అందించి శభాష్ అంటూ ప్రశంసలు అందుకుంది. తల్లి పరీక్ష రాసేందుకు వెళ్లగా ఆరు నెలల బాబును అక్కున చేర్చుకొని అలనా, పాలన చూసుకుంది. పరీక్ష సమయం ముగిసే వరకు బాబును ఎత్తుకొని ఆడించింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్లోని శేర్లింగంపల్లికి చెందిన కృష్ణవేణి గ్రూప్ - 3 పరీక్షా రాస్తోంది. ఆమెకు 6 నెలల బాబు ఉన్నాడు. గ్రూప్ 3 పరీక్ష కోసం తాండూరు పట్టణం సింధూ జూనియర్ కాలేజిలో ఏర్పాటు చేసిన కేంద్రానికి బాబుతో కలిసి వచ్చింది. కేంద్రంలోకి బాబు అనుమతి లేకపోవడంతో కేంద్రం వద్ద వీధుల్లో ఉన్న బషీరాబాద్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ నర్సమ్మ బాబును తీసుకుంది. తల్లి పరీక్ష రాసి వచ్చేంతవరకు బాబును జాగ్రత్తగా చూసుకుంది. బాబు ఎడవకుండా జోకొడుతూనే.. మరోవైపు బందోబస్తు విధులు నిర్వర్తించింది. పరీక్షా కేంద్రంను తనిఖీ చేసేందుకు వచ్చిన సబ్ కలెక్టర్ ఈ దృశ్యాన్ని చూసి అభినందించారు. తోటి ఉద్యోగులు, ఇతర శాఖల ఉద్యోగులు, సిబ్బంది నర్సమ్మను శభాష్.. అంటూ.. అభినందించారు.




## ముగిసిన గ్రూప్ 3 పరీక్షలు

- సగం మందే పరీక్షకు హాజరు

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 18:**

హైదరాబాద్, నవంబర్ 12: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలు ఆది, సోమ వారాలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. నవంబనఖ 17న ఉదయం సెషన్‌లో 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష, అదేరోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష జరిగింది. ఇక నవంబర్ 18న ...మిగతాది 2 లో

ప్రభాత జయభేరి

మొదటిపేజీ తరువాయి

## మహారాష్ట్రలోనే రైతుల ఆత్మహత్యలు

2014ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారు.. 16నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారు.. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు... ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్సభలో ప్రశ్నించా... కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు...అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో నేను సవాల్ విసురుతున్నా.... కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపండి.. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తాం. మేం 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం... ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తాం. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాం.. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్.. స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్ను రూ.1200కు పెంచారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోదీ చోరీ చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం... 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామని అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నాం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలో నూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చింది. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందని అన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది.. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం...పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవం..

ఈ బహిరంగ సభ జరగబోతోంది. దీనికి లక్ష మంది దాకా మహిళల్ని రప్పించేందుకు ప్రయత్నిస్తోంది. అందువల్ల ఇవాళ వరంగల్ విజయోత్సవ సభపై రాజకీయంగా చాలా ఆసక్తి ఉంది. ఈ సభ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చెయ్యనిది.. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే చేసిందని చెప్పేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇదే సందర్భంగా.. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి.. అభ్యుదయ కవి, కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తారు. అలాగే.. 22 జిల్లాల్లో మహిళా శక్తి భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు కూడా పాల్గొంటారు. మహిళల్ని కోటీశ్వరులుగా, పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే ఇందిరా శక్తి పథకం ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా.. ఇవాళ మహిళా సంఘాల సభ్యులకూ, ఆర్టీసీ, విద్యుత్ శాఖల మధ్య అవగాహనా ఒప్పందాలు కుదురుతాయి. తద్వారా ఆర్టీసీకి అద్దె బస్సులు, విద్యుత్ శాఖకు కరెంటును మహిళా సంఘాలు అందిస్తాయి.

**సీఎం పర్యటన వివరాలు:**

ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి.. బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి.. హెలికాప్టర్లో బయలుదేరి.. మధ్యాహ్నం 2.30కి హన్మకొండలోని కుడా మైదానానికి వెళ్తారు. తర్వాత కాళోజీ కళా క్షేత్రానికి వెళ్లి, ప్రారంభిస్తారు. తర్వాత 3.10కి అక్కడి నుంచి హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానానికి వెళ్తారు. సాయంత్రం 4 నుంచి 4.20 వరకూ సీఎం ప్రసంగం ఉంటుంది. 4.20 నుంచి 4.30 వరకూ.. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో నిర్మించనున్న మహిళా సంఘాల భవనాల కోసం శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత మహిళలకు బ్యాంక్ లింకేజీల చెక్కులు ఇస్తారు. 4.40 నుంచి 5 గంటల వరకూ సీఎం రేవంత్ ప్రసంగం ఉంటుంది. మొత్తంగా ఇవాళ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యంత ఉత్సాహంగా ఉండబోతోంది. మరోవైపు బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుతున్నారు అని ప్రశ్నిస్తున్నారు. మరి కాంగ్రెస్ పార్టీ ఏమైనా చేసిందా, సాధించిందా అనేది ప్రజలు నిర్ణయించనున్నారు.

## పేదల ఉసురు వద్దు రేవంత్


బడా కంపెనీలకు భూములు అప్పజెప్పడం వెనుక మతలబేంటి.. రియల్ఎస్టేట్ కోసం భూములు ఇస్తే ఊరుకోం' అని బీజేపీ ఎంపీలు స్పష్టం చేశారు.అటు లగచర్ల ఫార్మా బాధితులు ఢిల్లీకి వెళ్లారు. జాతీయ మహిళా కమిషన్కు ఫిర్యాదు చేశారు. మానవ హక్కుల సంఘానికి, ఎస్సీ కమిషన్కు, ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేశారు. వీరివెంట మాజీమంత్రి సత్యవతి రాథోడ్ ఉన్నారు. లగచర్ల ఫార్మా బాధితులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు మహిళా కమిషన్ను కోరారు.కాంగ్రెస్, బీజేపీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీఆర్ఎస్ పాలన ఎలా ఉందో కాంగ్రెస్ పాలన కూడా అలాగే ఉంది. ఏ మాత్రం మార్పు రాలేదని ప్రజలు బాధపడుతున్నారు. ప్రజా సమస్యలపై చర్చ జరగదు. వ్యక్తులను విమర్శించడమే రాజకీయంగా మారిపోయింది. ఈ రెండు పార్టీల వల్ల రాజకీయాలు పూర్తిగా దిగజారిపోయాయి. బీఆర్ఎస్ సుద్దపూస అయినట్టు ఇప్పుడు మాట్లాడుతోంది' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.మరోవైపు లగచర్ల దాడి ఘటనపై దర్యాప్తు కొనసాగుతుంది. ప్రస్తుతం లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంటలో సాధారణ పరిస్థితులు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో కీలక నిందితుడు సురేష్ ఇంకా పరారీలోనే ఉన్నట్టు తెలుస్తోంది. సురేష్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ప్రభుత్వం తమ వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిందని.. బాధిత రైతు, గిరిజన కుటుంబాల సభ్యులు ఆరోపించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను ఇటీవల కలిసి ఫిర్యాదు చేశారు. మణిపుర్లో మహిళలపై దాడి జరిగితే రాహుల్ గాంధీ వెళ్లి పరామర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారని, లగచర్లకు కూడా ఆయన రావాలని డిమాండ్ చేశారు.

**అల్లుడి కోసం ఆరాచకమా..**

శాంతి భద్రతల వైఫల్యం వల్లే వికారాబాద్ జిల్లాలో లగచర్ల ఘటన జరిగిందని బిజెపి ఎంపి డీకే అరుణ అన్నారు. లగచర్ల కంపెనీకి భూసేకరణ కోసం రైతులు నిరాకరించారని ఆమె చెప్పారు. వికారాబాద్ కలెక్టర్పై దాడి కేసులో అరెస్టు అయి సంగారెడ్డి సెంట్రల్ జైలులో ఉన్న 16 మందితో బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తో కలిసి డీకే అరుణ ములాఖత్ అయ్యారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీ వద్దని గత 8 నెలలుగా రైతులు దీక్షలు చేస్తున్నారని.. కానీ, రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోవడానికి యత్నించారని ఎంపీ ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజావేదికను గ్రామస్థులు బహిష్కరించారని తెలిపారు. లగచర్ల ఘటన తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తోంది. తాజాగా ఈ అంశంపై డీకే అరుణ మాట్లాడుతూ, లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని గత 8 నెలలుగా గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని, ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. రేవంత్ రెడ్డి సోదరుడు అక్కడున్న రైతులను భయపెట్టారని, ఎలాగైనా భూములను గుంజుకుంటామని చెప్పారని మండిపడ్డారు. కలెక్టర్ పై దాడి ఘటన తర్వాత గ్రామాల్లోకి వచ్చిన పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది కొడంగల్ కాదని... వారు వలస వచ్చారని డీకే అరుణ చెప్పారు. రేవంత్ రెడ్డి సీఎం అయితే తమ నియోజకవర్గం బాగుంటుందని ప్రజలు గెలిపిస్తే... ఆయనేమో జనాలపై కక్ష కట్టారని దుయ్యబట్టారు. లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంతాలకు పోవద్దని, ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని సూచించారు. ఈ క్రమంలో పోలీసులకు సమాచారం లేకుండా కలెక్టర్ ఒక్కరే గ్రామానికి వెళ్లారని.. అక్కడికి వచ్చిన కలెక్టర్ను గో బ్యాక్ అని ప్రజలు నిరసన తెలిపారని చెప్పారు. ఈ క్రమంలోనే ఘటన చోటుచేసుకుందని ఎంపీ డీకే అరుణ అన్నారు. పేదల ఉసురు పోసుకున్న కేసీఆర్ ఇంటికి పోయారని... 11 నెలల సమయంలోనే మీరు పేదల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి అహంకారాన్ని వీడాలని చెప్పారు. రైతులను ఒప్పించిన తర్వాతే భూములు తీసుకోవాలని అన్నారు.

# ఢిల్లీలో కాలుష్యానికి పరిష్కారమెప్పుడు

శీతాకాలంలో తక్కువ ఉష్ణోగ్రత కారణంగా, గాలి చల్లగా మారుతుంది. చల్లని గాలి.. వెచ్చని గాలి కంటే బరువు ఎక్కువగా ఉంటుంది. అందుకే కిందికి వస్తుంటుంది. మనం గాలి పీల్చుకుని బతుకుతాం.. కానీ దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం గాలి పీల్చుకుని బతకలేమన్నట్లుగా పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఢిల్లీ ఈ రోజుల్లో తీవ్రమైన కాలుష్యంతో సతమతమవుతోంది. శీతాకాలం మొదలైందంటే ఢిల్లీ వాసుల గుండెల్లో గుబులు రేగుతుంది.



- ఐదు రోజులుగా ఢిల్లీలో గాలినాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి మించిపోయింది. దీంతో దేశ రాజధాని నగరం గ్యాస్ ఛాంబర్ గా మారిపోయింది.
- పొగమంచు కమ్మేయడంతో అనేక విమానాలు రద్దవగా.. మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి.
- కొన్నింటిని దారి మళ్లించారు.. ఢిల్లీవాసులు నీటి కాలుష్యంతో కూడా సతమతమవుతున్నారు.
- యమునా నది ఇంకా నురగలు కక్కుతూనే ఉంది.
- ఇప్పటికే నదిలో నీరు విషతుల్యంగా మారింది.

శీతాకాలంలో తక్కువ ఉష్ణోగ్రత కారణంగా, గాలి చల్లగా మారుతుంది. చల్లని గాలి.. వెచ్చని గాలి కంటే బరువు ఎక్కువగా ఉంటుంది. అందుకే కిందికి వస్తుంటుంది.మనం గాలి పీల్చుకుని బతుకుతాం.. కానీ దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం గాలి పీల్చుకుని బతకలేమన్నట్లుగా పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఢిల్లీ ఈ రోజుల్లో తీవ్రమైన కాలుష్యంతో సతమతమవుతోంది. శీతాకాలం మొదలైందంటే ఢిల్లీ వాసుల గుండెల్లో గుబులు రేగుతుంది. శీతాకాలంలో అక్కడ ప్రజలకు నిత్యనరకమే. కాలుష్యం కమ్మేసి. గాలి మొత్తం విషతుల్యమైపోతుంది. పొరుగున పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని రైతులు పంట వ్యర్థాలను తగులబెట్టడం.. గాలివేగం తగ్గిపోవడం వంటి కారణాలతో దట్టమైన పొగమంచు అలముకుంటుంది. గత ఐదు రోజులుగా ఢిల్లీలో గాలినాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి మించిపోయింది. దీంతో దేశ రాజధాని నగరం గ్యాస్ ఛాంబర్ గా మారిపోయింది. పొగమంచు కమ్మేయడంతో అనేక విమానాలు రద్దవగా.. మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్నింటిని దారి మళ్లించారు.. ఢిల్లీ వాసులు నీటి కాలుష్యంతో కూడా సతమతమవుతున్నారు. యమునా నది ఇంకా నురగలు కక్కుతూనే ఉంది. ఇప్పటికే నదిలో నీరు విషతుల్యంగా మారింది. ముంబైలోనూ ఇలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. దేశంలోని అనేక ఇతర నగరాల్లో కూడా కాలుష్య పరిస్థితి తీవ్రంగా ఉంది..శీతాకాలంలో తక్కువ ఉష్ణోగ్రత కారణంగా, గాలి చల్లగా మారుతుంది. చల్లని గాలి.. వెచ్చని గాలి కంటే బరువు ఎక్కువగా ఉంటుంది. అందుకే కిందికి వస్తుంటుంది. దీని కారణంగా గాలి నిలువు వేగం తగ్గుతుంది. కలుషిత మూలకాలు గాలిలో చిక్కుకుంటాయి. ఇది కాకుండా, శీతాకాలంలో గాలిలో తేమ తక్కువగా ఉంటుంది. తేమ కాలుష్య కారకాలు ఒకదానితో ఒకటి అతుక్కొని నేలపై పడటానికి సహాయపడుతుంది, అయితే తేమ తక్కువగా ఉన్నప్పుడు కాలుష్య కణాలు గాలిలో తేలుతూనే ఉంటాయి.ఇది కాకుండా, కొన్నిసార్లు ఒక వింత పరిస్థితి తలెత్తుతుంది. దీనిని విలోమ ఉష్ణోగ్రత అని పిలుస్తారు. దీనిలో ఉష్ణోగ్రత ఎత్తుతో పెరగడం ప్రారంభమవుతుంది. అయితే సాధారణంగా ఉష్ణోగ్రత ఎత్తుతో తగ్గుతుంది. ఈ పరిస్థితిలో, వేడి గాలి దిగువన ఉన్న చల్లని గాలిని నొక్కడం వలన కలుషితమైన కణాలు గాలిలో చిక్కుకుంటాయి. చలికాలంలో పొగమంచు సర్వసాధారణం. వారు కాలుష్య కణాలను గ్రహించి వాటిని గాలిలో కలుపుతుంది. తద్వారా కాలుష్య స్థాయిని పెంచుతుంది.చలికాలంలో వెచ్చటి దుస్తులు ధరించడం, హీటర్లు వాడడం, వాహనాల సంఖ్య పెరిగి వాహనాల నుంచి వెలువడే పొగ వల్ల గాలి కలుషితమవుతుంది. ఇది కాకుండా, శీతాకాలంలో అనేక పరిశ్రమలలో ఉత్పత్తి పెరుగుతుంది, దీని కారణంగా పారిశ్రామిక కాలుష్యం కూడా పెరుగుతుంది. అలాగే, శీతాకాలంలో, రైతులు పొలాల్లో చెత్తను కాల్చడం వల్ల గాలిలో చాలా కాలుష్యం ఏర్పడుతుంది, అయితే గ్రామీణ ప్రాంతాల్లో, ప్రజలు శీతాకాలంలో చెక్క లేదా ఆవు పేడను కాల్చడం వల్ల ఇళ్ల లోపల, వెలుపల కాలుష్యం పెరుగుతుంది.ఢిల్లీలో దాదాపు 432 పాయింట్లకుపైగా వాయు కాలుష్యం పెరిగింది. 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్III'ని అమలు చేస్తున్నట్లు ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ కమిషన్ ప్రకటించింది. ఇవాళ్టి నుంచి ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. నిర్మాణ పనులు, కూల్చివేతలు నిలిపివేయాలని ఆదేశించింది. జాతీయ భద్రత, వైద్య ఆరోగ్యం, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. అలాగే ఢిల్లీ నగరంలోకి "బిఎస్3" వాహనాలు, డీజిల్ వాహనాలు ప్రవేశపై నిషేధం విధించింది. ఇక ఢిల్లీలోని రహదారులు, చెట్లపై నీళ్లు చల్లే వాహనాల సంఖ్యను పెంచింది.వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు ఢిల్లీ వాసులు. యమునా నది ఇంకా నురగలు కక్కుతూనే ఉంది. నదిలో నీరు ఇప్పటికే విషమంయగా మారిపోయాయి. అటు ముంబైలోనూ ఢిల్లీ తరహా పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఉదయం ఏకంగా 498 పాయింట్లగా నమోదైంది. ప్రపంచంలోనే రెండో అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. పాకిస్థాన్లోని లాహోర్ నగరం 770 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. ఇక, ఢిల్లీలోని జహంగీర్పూర్ (458), బవానా (455), వాజీపూర్ (455), రోహిణి (452), పంజాబీ బాగ్ (443)లో అత్యంత తీవ్రమైన కాలుష్యకారక ప్రాంతాలుగా నిలిచాయి. పొగమంచు కమ్మేయడంతో పక్కన ఉన్న వారు సైతం కనిపించని పరిస్థితి. ఇది ఢిల్లీ నుంచి పలు ప్రాంతాలకు వెళ్లే విమాన, రైలు సర్వీసులపై పడింది. పలు విమానాలు, రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఏక్యూఐ ఢిల్లీ స్థాయిలో లేకపోయినా క్రమంగా పెరుగుతున్న వాయుకాలుష్యంతో ఊపిరి ఆడని పరిస్థితి వస్తోంది. నెల రోజుల్లో శ్వాసకోస సమస్యలతో ఆస్పత్రికి వెళ్తున్నవారి సంఖ్య 20 శాతం పెరిగింది.

## మళ్లీ హైడ్రా దూకుడు

పరిధిలో రెండు చోట్ల ఈ అక్రమ నిర్మాణాలను గుర్తించింది హైడ్రా. ఇటీవల నాగారం మున్సిపాలిటీలో రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఇళ్లు కూల్చివేసిన విషయం తెల్సిందే.న్యాయస్థానం మార్గ దర్శకాల ప్రకారం ముందుగా నోటీసులు ఇస్తోంది. అందుకు 15 రోజులు గడువు ఇస్తోంది. రెండు వారాల్లో నిర్మాణాలను యజమానులే ఆక్రమణలు తొలగించకపోతే రంగంలోకి దిగుతోంది హైడ్రా.మరోవైపు వనస్థలిపురం హుడా సాయి నగర్ కాలనీలో అక్రమ కట్టడాలపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝులిపించారు. రోడ్ నంబర్5లో 150 ఫీట్ల పొడవైన రోడ్డును 4 ఫీట్ల వరకు కబ్జా చేశారు. దీనిపై స్థానికుల నుంచి ఫిర్యాదులు జీహెచ్ఎంసీకి వెళ్లాయి.స్థానిక జీహెచ్ఎంసీ అధికారులకు ఎన్నిఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. చివరకు హైకోర్టు నుండి ఆర్డర్ తీసుకురావడంతో జీహెచ్ఎంసీ అధికారులు కదిలారు. అయితే పైపై మెరుగులు దిద్దినట్లుగా కూల్చి వెళ్లిపోయారన్నది కాలనీ వాసులు ఆరోపణ. రోడ్డుపై కబ్జా చేసిన నిర్మాణాలను కూల్చాలన్నది కాలనీ వాసుల డిమాండ్.

## ముగిసిన గ్రూప్ 3 పరీక్షలు

ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పేపర్ 3 పరీక్ష నిర్వహించడంతో మూడు పేపర్లకు పరీక్షలు పూర్తయ్యాయి. మొత్తం 1,365 గ్రూప్ 3 సర్వీసు పోస్టుల భర్తీకి గానూ ఈ రాతపరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,401 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. అయితే రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,36,400 మంది అభ్యర్థులు గ్రూప్ 3కి దరఖాస్తు చేయగా.. వారిలో పేపర్ 1 పరీక్షకు 2,73,847 మంది, పేపర్ 2 పరీక్షకు 2,72,173 మంది హాజరయ్యారు. అంటే తొలిరోజు మొత్తం కలిపి 50.7 శాతం హాజరు నమోదైందని టీజీపీఎస్సీ తెలిపింది. పేపర్ 1 ప్రశ్నపత్రంలో నిర్ణీత సమయంలోగా అన్ని సమాధానాలు గుర్తించేందుకు సమయం సరిపోలేదని కొందరు అభ్యర్థులు వాపోయారు. మధ్యాహ్నం జరిగిన పేపర్ 2 పరీక్ష ప్రశ్నపత్రం మధ్యస్థంగా ఉందని వివరించారు. పేపర్ 1 పరీక్షలో ఆస్కార్ అవార్డుపై ఓ ప్రశ్న రావడం గమనార్హం. ఆస్కార్ అవార్డు2024కు నామినేట్ చేయబడిన డాక్యుమెంటరీ చలనచిత్రం 'టు కిల్ ఎ టైగర్' (To Kill a Tiger)' దర్శకుడు ఎవరు? అనేదే ఆ ప్రశ్న.. ఇందుకు ఆర్. మహదేవన్, నిఖిల్ మహాజన్, కార్తీకి గొన్సల్వ్స్, నిషా పహుజ ఆప్షన్లు ఇచ్చారు. సరైన సమాధానం.. నిషా పహుజ

**'ఇలా చేశారంటే ఏ సైబర్ నేరగాడు మిమల్ని ఏం చేయలేడు'**

ఇలా కొన్ని ప్రశ్నలు నేరుగా సమాధానం గుర్తించేవిగా ఉండగా, మరి కొన్ని లోతైన విశ్లేషణలతో కూడుకున్నవిగా ఉన్నట్లు తెలిపారు. గ్రూప్ 3 పరీక్ష పేపర్ 1, 2 ప్రశ్నపత్రాలు మధ్యస్థంగా ఉందని అభ్యర్థులు, నిపుణులు పేర్కొన్నారు. లాజికల్ రీజనింగ్, అనలిటికల్ ఎబిలిటీ, డేటా ఇంటర్ప్రిటేషన్ మినహా.. మిగిలిన అంశాల్లో ప్రశ్నలు చాలావరకు నేరుగానే అడిగారని తెలిపారు. కఠినస్థాయితో పాటు సులభ స్థాయి ప్రశ్నలు తక్కువగా, మధ్యస్థంగా ఉండే ప్రశ్నలు ఎక్కువగా వచ్చాయని తెలిపారు. ఈ రోజు జరిగిన పరీక్షకు ఎంత మంది అభ్యర్థులు హాజరయ్యారనే విషయం ఇంకా తెలియరాలేదు.

**మరో 3 రోజుల్లో కాన్పు**

ఆమె 9 నెలల గర్భిణీ మహిళ. ఈనెల 21వతేది కాన్పుకు అవకాశాలు ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అంతలోనే పరీక్షలు వచ్చాయి. తన లక్ష్యాన్ని చేరుకొనేందుకు పెద్ద సాహసమే చేసింది ఆ మహిళ. నిండు గర్భిణీగా ఉన్న ఆ మహిళ గ్రూప్ - 3 పరీక్షలకు హాజరై అందరినీ ఆశ్చర్యపరిచింది.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలో గ్రూప్ 3 పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించారు. అయితే పరీక్షల సమయానికి ఓ మహిళ కంగారు కంగారుగా.. కేంద్రంలోకి వచ్చింది. ఆ మహిళ గర్భిణీ స్త్రీ కావడంతో, ఎవరమ్మా మీరు.. ఇక్కడ పరీక్షలు జరుగుతున్నాయంటూ.. అక్కడి సిబ్బంది తెలిపారు. దీనికి సమాధానంగా సదరు మహిళ.. తాను కూడా పరీక్ష రాసేందుకు వచ్చినట్లు తెలపడంతో అధికారులు ఆశ్చర్యపోయారు.హైదరాబాదులోని ఆర్టీవో కార్యాలయంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ సతీమణి రీనా. ప్రస్తుతం ఈమె కథలాపూర్ మండలంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 9 నెలల గర్భిణీ అయిన రీనా, గ్రూప్ - 3 పరీక్షలకు గతంలో దరఖాస్తు చేసింది. అయితే ఆదివారం గ్రూప్ - 3 పరీక్షలు నిర్వహించిన నేపథ్యంలో, నిండు గర్భిణీ రీనా పరీక్ష రాసేందుకు కోరుట్లలోని అరుణోదయ డిగ్రీ కళాశాలకు వచ్చారు. ఈ సందర్భంగా రీనా తన లక్ష్యసాధన కోసం ధైర్యంగా పరీక్షకు హాజరు కావడంపై అక్కడి అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాదు పరీక్షా కేంద్రం సిబ్బంది లిఫ్ట్ సహాయంతో, తన పరీక్ష గది రెండవ అంతస్థుకు ఆమెను తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు సైతం చేశారు.పరీక్ష రాసిన అనంతరం రీనా మాట్లాడుతూ.. తాను మంచి ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పరీక్షలకు హాజరైనట్లు, పరీక్ష కేంద్రం సిబ్బంది తనకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈనెల 21వ తేదీన కాన్పుకు అవకాశాలు ఉన్నట్లు తేదీని డాక్టర్లు ప్రకటించినట్లు ఆమె తెలిపారు. ఏది ఏమైనా తన లక్ష్యసాధన కోసం నిండు గర్భిణీ మహిళ అయినప్పటికీ, పరీక్ష రాసేందుకు వచ్చిన ఆమె ధైర్యాన్ని మెచ్చుకోవాల్సిందే అంటున్నారు తోటి అభ్యర్థులు. పరీక్షా ఫలితాలలో కూడా ఉన్నత మార్కులు సాధించాలని కోరుకుందాం.

## అన్నదే మూలమంత్రం

ఆ ఒరవడిని మరింతగా కొనసాగించాలి'' అని సదస్సులో పాల్గొన్న పలువురు దేశాధినేతలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి మొదలుకుని పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమన్న భారత వైఖరిని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పేదరికం, ఆకలి సమస్యలపై పోరులో భారత్ ముందుందని మోదీ వివరించారు. ''ప్రజలందరినీ కలుపుకుని పోవడమే ప్రధాన లక్ష్యంగా మా ప్రభుత్వ పదేళ్ల పాలన సాగింది. 80 కోట్లకు పై చిలుకు ప్రజలకు ఆహార ధాన్యాలను ఉచితంగా అందజేస్తున్నాం. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఆరోగ్య బీమా, పెద్ద పంటల బీమా, పంట రుణాల పథకాలు అమలు చేస్తున్నాం. తద్వారా 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయట పడ్డారు'' అని వివరించారు. గ్లోబల్ సౌత్తో పాటు ఇతర దేశాలు కూడా వీటిని అనుసరిస్తే అద్భుత ఫలితాలుంటాయన్నారు. పేదరికం, ఆకలిపై పోరాటానికి అంతర్జాతీయ కూటమిని ఏర్పాటు చేయాలని జీ20 శిఖరాగ్రంలో తొలి రోజు నిర్ణయం జరిగింది. జీ20 శిఖరాగ్రం సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్తో ప్రధాని మోదీ సోమవారం సమావేశమయ్యారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల అనంతరం వారి మధ్య ఇది తొలి భేటీ. వారిద్దరూ పలు ద్వైపాక్షిక అంశాలు మాట్లాడుకున్నట్టు సమాచారం. జీ20 భేటీ కోసం బ్రెజిల్ వెళ్లిన మోదీకి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయుల సంస్కృత శ్లోకాలాపన, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోని యో గుటెరెస్, స్పెయిన్ అధినేత పెడ్రో శాంచెజ్, సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ తదితరులతో ప్రధాని భేటీ అయ్యారు.

## జమిలి వచ్చినా కలిసే బరిలోకి..

నాయకుల వల్లే తమకు పదవులు రాకుండా ఉంటున్నాయని ఇతర పార్టీల నాయకులు ఉసూరు మంటున్నారు. దీంతో కలివిడి కన్నా విడివిడి రాజకీయాలే ఏపీలో క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్లు పదే పదే చెబుతున్నారు. అయినప్పటికీ.. కొందరు తమ్ముళ్లు మాత్రం ఎవరి దారి వారిదే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఖచ్చితంగా ఇలాంటి సమయంలోనే చంద్రబాబు జాతీయ వేదికగా.. బీజేపీ+టీడీపీ+జనసేన కూటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరు ఎలాంటి పనులు చేసినా.. తాము మాత్రం కలిసే ముందుకు సాగుతామన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ధర్మారెడ్డికి లేదు



- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్న

**జయభేరి, పరకాల, నవంబర్ 18:**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు తప్పుడు ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, పెద్దపెల్లి ఎంఎల్ఏ విజయ రమణ రావు మాట్లాడుతూ టెక్స టైల్ పార్క్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం బ్రోకర్ల లాగా వ్యవహరించారని, రైతుల భూముల విషయంలో నిలువున ముంచారని తెలిపారు.

టెక్స్ టైల్ పార్క్ కోసం భూములు తీసుకున్న రైతులకు చేసింది ఏం లేదని రియల్ ఎస్టేట్ బ్రోకర్లగా పనిచేసి సుమారు 400 కోట్లు దోచుకున్నారని అన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అబివృద్ధి ఏమి లేదని అందిందల్ల దోచుకుతిన్నారని తెలిపారు. అభివృద్ధి పేరిట దోచుకున్న వ్యక్తి మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రజలను తప్పుదారి పట్టించి తన స్వలాభం కోసం నియోజకవర్గాన్ని దోచుకున్నారని తెలిపారు. సీఎంఆర్ నిధులు, ఫోర్జరీ సంతకాలు చేసి దోచుకున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. అడిగిన వెంటనే పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట వరకు 65 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు ను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత టెక్స్ టైల్ పార్కులో భూముల కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉందని తెలిపారు.

టెక్స టైల్ పార్క్ అభివృద్ధికి కృషిచేసి, భూములు ఇచ్చిన రైతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 863 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది .టెక్స టైల్ పార్కులో వసతుల కల్పన, గ్రామస్థాయిలో అభివృద్ధికి కృషి, రోడ్లు, డ్రైనేజ్,నీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పెద్దపెల్లి ఎంఎల్ఏ విజయ రమణరావు మాట్లాడుతూ.. రేపు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ లో జరిగే ఇందిరా మహిళ శక్తి భారీ బహిరంగ సభను వియవంతం చేసేలా పరకాల నియోజకవర్గం నుండి 20వేల మందిని తరలించేందుకు గ్రామ స్థాయి నుండి సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాకుండా, చెప్పని వాటిని కూడా అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. డిసెంబర్ 7నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా సందర్భంగా ముందుగానే వరంగల్ జిల్లాలో సిఎం ప్రజాపాలన దినోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.



## కాలుష్య గ్రామాల తరలింపుపై అసెంబ్లీ దృష్టి

- ఎమ్మెల్యే పంచకర్ల పై హర్షం వ్యక్తం చేసిన ఇందల

**జయభేరి, పరవాడ :**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కలపాక పంచాయితీ సీనియర్ జనసేన నాయకుడు కలపాక పంచాయతీ మాజీ సర్పంచ్ ఇందల రామారావు కుమారుడు ఇందల అశోక్ కుమార్ మూల స్వయంభువరం గ్రామం తరలింపు పై స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే పంచకర్ల మూల స్వయంభువరం తరలింపు పై అసెంబ్లీలో ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకెళ్లడంతో అశోక్ కుమార్ తో పాటు గ్రామ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి కాలుష్యం బారిన పడి గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్న, భూగర్భ జలాలు కలుషితమై తాగటానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్న ఇప్పటివరకు పట్టించుకునే నాయకుడే కొదవయ్యారని తన తండ్రి పదవి చేసే సమయంలో దీనిపై తీవ్రమైన ఉద్యమాలు చేసిన ఎవరు పట్టించుకోలేదని గ్రామం పై ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ఒక శుభ పరిణామం అని అతి తొందరలోనే గ్రామాన్ని తరలించే ప్రయత్నం చేస్తారని గ్రామస్తులందరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని ఆయన తెలియజేశారు.

## ఎన్టీపీసీ సింహాద్రి ప్రాజెక్ట్ హెడ్‌గా సమీర్ శర్మ బాధ్యతలు స్వీకరణ



**జయభేరి, పరవాడ:**

ఎన్టీపీసీ సింహాద్రి కొత్త ప్రాజెక్ట్ హెడ్గా సమీర్ శర్మ సోమవారం బాధ్యతలు తీసుకొన్నారు. ఎన్టీపీసీలో 36 సంవత్సరాలకు పైగా విశిష్టమైన కెరీర్‌తో సమీర్ శర్మ వివిధ రంగాలలో విస్తృతమైన నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు.తన పదవీకాలంలో అనేక కీలక పదవులను నిర్వహించారు. ఈ నియామకానికి ముందు, అతను ఆపరేషన్స్ అండ్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ జనరల్ మేనేజర్‌గా పనిచేశాడు, అక్కడ అతని నాయకత్వం కార్యాచరణ నైపుణ్యం మరియు సామర్థ్యాన్ని నడపడంలో కీలకపాత్ర పోషించారు. ఎన్టీపీసీ సింహాద్రి సమీర్ శర్మ నాయకత్వంలో కొత్త మైలురాళ్లను సాధించడానికి ఎదురుచూస్తోంది అని భారతదేశ ఇంధన రంగానికి మూలస్తంభంగా దాని కీర్తిని బలోపేతం చేస్తుందని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కేటాయించాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

**జయభేరి, పరకాల, నవంబర్ 18:**




హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్ నగర్ లో నిర్మాణం పూర్తయి ఉన్న 594 డబుల్ బెడ్ రూమ్స్, న్యూ శాంపేటలోని 1500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు, భూములు కోల్పోయిన దళితులకు వెంటనే పంచాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇందు కోసం అంబేద్కర్ నగర్ లోని డబుల్ బెడ్రూమ్స్ వద్దగల అంబేద్కర్ విగ్రహంవద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మంజూరై నిర్మాణం పూర్తయిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పటికీ పంచకపోవడం విచారకరమని, ఇండ్ల నిర్మాణ సమయంలో భూసేకరణ జరిపి అక్కడ స్థానికంగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తామని వాగ్దానం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంచకుండా కాలయాపన చేసి ఎన్నికల్లో ఓడిపోయింది. న్యూ శాంపేటలోని దళితుల అసైన్డ్ భూమిని తీసుకున్న ప్రభుత్వంపై అక్కడి దళితులు కోర్టుకు వెళ్లగా మొదటగా భూములు కోల్పోయిన దళితులకు కేటాయించాలని కోర్టు ఆదేశించిన, కలెక్టర్ సిఫారసు చేసిన నేటికి పూర్తయిన డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లను వారికి పంచకుండా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వారికి అన్యాయం చేసింది. గత ఎన్నికల్లో ఓడిపోయి ఇంటి దారి పట్టింది. నేడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తనిచ్చిన ఆరు వాగ్దానాలలో ఇందిరమ్మ గృహపథకం కింద భూములు కోల్పోయిన దళితులకు, అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలని, రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభ వేదిక పైనుండి ఈ యొక్క ప్రకటన చేయాలని అప్పుడు మాత్రమే పేదలకు, భూములు కోల్పోయిన దళితులకు ఈ ప్రభుత్వం పై విశ్వాసం కలుగుతుందని, స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు ఆ దిశగా ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్లి అర్హులైన వారందరికీ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని, లేనిచో గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందని, డబుల్ బెడ్ రూమ్స్ పంచేంతవరకు కెవిపిఎస్ హనంకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దశల వారీగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, గడ్డం అశోక్, జిల్లా నాయకులు రేణిగుంట చందర్, రాజు, సుకర్ణ, సుభద్ర, రామంచసారంగపాణి, రవీందర్, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**జయభేరి, పరకాల నవంబర్ 18:**



హన్మకొండలోపశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన డిసిసి భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అనంతరం డీసీసీ భవన్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులతో కలసి ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షిరాభిషేకం చేసి, మామునూరు విమానాశ్రయం స్థలాన్ని సందర్శించిన అనతరం సంబరాలు నిర్వహించారు. రేపు జరగబోయే బహిరంగ సభ హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తిమేళా స్టాల్స్ ను సందర్శించారు.

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు కోసం భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు బాసటగా ఆనాడు పాదయాత్రలు చేసి, వారికి న్యాయం చేకూరే దిశగా పని చేశానని తెల్పిన కుడా చైర్మన్. నేను చేసిన పోరాటంతో గత ప్రభుత్వం దిగొచ్చి రైతుల భూములకు తగిన పరిహారం చెల్లించిందని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు వరద ముంపు నివారణ పనుల నిమిత్తం మరో 160.92 కోట్లు విడుదల చేయడం మా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. గత ప్రభుత్వ హయాంలో నిరాదరణకు గురైన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు భూనిర్వాసితులకు 863 ఇండ్లను మంజూరు చేసినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.వరంగల్ మాస్టర్ ప్లాన్‌కు ఆమోద ముద్ర వేసి హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేసేందుకు కాంగ్రేస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

మీ కమీషనల్ కోసం కకృతి బుద్ధితో కాళోజీ కళా క్షేత్రం ఆగం చేస్తే నిధులు తెచ్చుకుని స్వర్ణంగా సుందరంగా తీర్చిదిద్ది నేడు ప్రారంభిస్తుంటే బిఆర్ఎస్ వాల్లు జిర్ణించుకోలేక పోతున్నారు. కొత్తగా రీజనల్, ఔటర్, ఇన్నర్ రోడ్లు తో వరంగల్ రూపురేకలు మారతాయి అని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు కృషికీ సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ నగరంలో జనాభా ఎప్పటికప్పుడు పెరుగుతున్నా ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నా ఇంకా అభివృద్ధిలో వెనుకబడే ఉందని, అభివృద్ధి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని, గత బీఆర్ఎస్ హయాంలో మాస్టర్ ప్లాన్‌కు అవసరమైన ప్రక్రియ పూర్తి చేయక కాలయాపన చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత విస్తృతమైన ఆలోచనలు చేసి మాస్టర్ ప్లాన్ 2041 ఖరారు చేశామని అన్నారు. వరంగల్‌లో అద్భుతమైన అభివృద్ధి చూపించి రెండో రాజధానిగా ప్రకటించే దిశగా మేము పని చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గించేలా వరంగల్ అభివృద్ధి చేయాలనుకుంటున్నామని అదే విధంగా ఈ రెండు పట్టణాల మధ్య ఇన్నర్ రింగ్ రోడ్ల ద్వారా రవాణా సౌకర్యాలను మెరుగు పరిచే దిశగగా పని చేస్తున్నామని అన్నారు. త్రి నగరాలగు కాజీపేట, హనుమకొండ, వరంగల్‌తో పాటు చుట్టూ ఉన్న 19 మండలాలు, 181 గ్రామాలు మాస్టర్ ప్లాన్ పరిదిలోకి వస్తాయని, మొత్తం 1805 చదరపు కిలోమీటర్ల మేర పరిధిని విస్తరించి జనగామ జిల్లాలోని కొన్ని మండలాలు ఈ వరంగల్ మాస్టర్ ప్లాన్‌లో కలుస్తాయని అన్నారు. చుట్టూ రీజనల్, ఔటరు, ఇన్నర్, కనెక్టెడ్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య, శాసనసభ్యులు రేవురి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, రాష్ట్ర టూరిజం సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, పుల్ల పద్మ, కుచన రవళి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ పోటీలు

- డ్రాగన్ లైన్స్ ఇన్స్టిట్యూట్ విద్యార్థుల ప్రతిభ

**జయభేరి, పరవాడ :**

విశాఖపట్నం ఎండాడలో జరిగిన ఎన్ స్కై సౌత్ ఇండియా ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ పోటీలలో డ్రాగన్ లైన్స్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు పాల్గొని పలు పతకాలు సొంత చేసుకున్నారు.ఈ పోటీలలో తమ ప్రతిభ చాటుకున్న పరవాడ మండలంలో గల సమ్మంగిపాలెం, జాలారిపేట, మంగప్పగారివూరు, కోరంగిపాలెం విద్యార్థులు, ఒలిశెట్టి జోష్న, ఒలిశెట్టి రోహిత్, ఒలిశెట్టి రోహిత్, లాలం అదర్స్, లాలం యశ్వంత్, కె ముత్తురాజు, పి తేజ, రావాడ మహీంద్రా, ఒలిశెట్టి, విద్యార్థులు ప్రథమ తృతీయ ద్వితీయ స్థానాలలో గెలుపొంది బంగారం వెండి రజితం పలు పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమాలులో కోచ్‌లుగా, గ్రాండ్ మాస్టర్, యస్ నూకరాజు, ఒలిశెట్టిప్రసాద్ ఎమ్ తులసిరావు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని

- సి పి ఐ డిమాండ్



**జయభేరి, పరవాడ :**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం కేటాయిస్తూ నిర్మాణ సబ్సిడీ కూడా మూడు లక్షలకు పెంచాలని సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు బూసి పరమేశ్వరి డిమాండు చేశారు. ఇల్ల స్థలాలు కోసం వార్డు సచివాలయాల వద్ద సీపీఐ రాష్ట వ్యాప్త ఆందోళన పిలుపులో లో భాగంగా సిపిఐ ఆద్వర్యంలో సోమవారం పరవాడ మండలం దేశాపాత్రుని పాలెం వార్డు సచివాలయం వద్ద అర్జీ దారులతో ఆందోళన చెసి ఇల్ల స్థలాలు కోసం వ్యక్తిగత దరఖాస్తులు తో సీపీఐ పరమేశ్వరి వినతి పత్రాన్ని సచివాలయం కార్యదర్శి త్రినాధ్ కు అందజేశారు.ఈ సందర్భంగా సచివాలయం బయట అర్జీ దారుల ను ఉద్దేశించి పరమేశ్వరీ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఇల్ల స్కీము లో ఒక్క సెంటు స్థలం కేటాయించిందని ఇరుకు స్థలంలో ఇల్లు నిర్ణించుకోలేక ,దూర ప్రాంతంలో ఇవ్వడం వల్ల, సబ్సిడీ, రుణం సరిపోక స్కీము వచ్చినా చాలా మంది ఇళ్లు కట్టుకోలేక పోయారన్నారు ,ఇంకా ఇల్లు లేని అర్హులైన పేదవారికి స్థలాలు దక్కలేదు లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం 3 లక్షలకు పెంచాలని, ఇసుకను రవాణాతో సహా ఉచితంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. కే లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జే మాజీ, ఎన్ అనూరాధ, కే తులసి, ఎన్ సరోజినీ, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు


- బొచ్చు కళ్యాణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**జయభేరి, పరకాల నవంబర్ 18:**

సోమవారం పరకాల పట్టణంలోని శారద హై స్కూల్, ఎస్ ఆర్ డి జి స్కూళ్లలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతూ చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ లో చేరండి అని, దేశంలో ప్రజాతంత్ర విద్యార్థులను నిర్మిస్తున్న ఎస్ఎఫ్ఐ లో భాగస్వాములవడం అంటే దేశ నిర్మాణంలో పాల్గొన్నట్లు అని అన్నారు. ప్రజాస్వామ్యం సోషలిజం సాధనకై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హేమంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రియాశీల సభ్యత్వాలను జిల్లా పార్టీకి అందజేత



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 18:**

గజ్వేల్ బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు, బిజెపి సంస్థాగత ఎన్నికల కో రిటర్నింగ్ ఆఫీసర్ కు డిక్యాల రాములు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ సంబంధించి 50 క్రియాశీల సభ్యత్వాలను బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక సభ్యత్వ ఇంచార్జ్, గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు నాయిని సందీప్ కుమార్, క్రియాశీల సభ్యత్వాల ఇంచార్జ్, గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు మద్దురి నరసింహా ముదిరాజ్ పాల్గొన్నారు.

# ముందస్తు బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ నియోజకవర్గంలో పోలీస్ వారు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర కొడంగల్ లగచర్ల ఫార్మా కంపెనీ కోసం గిరిజన లంబాడి బిడ్డల భూములను అక్రమంగా వారి దగ్గర నుండి లాక్కొని చిత్రహింసలు గురి చేస్తూ మనోభావాలను దెబ్బ తీస్తూ పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి దారుణంగా కొట్టి కేసులు పెట్టి జైలుకు తరలించడం జరిగింది వెంటనే ఆ బాధితులను విడుదల చేసి కేసులు ఎత్తివేయాలని సచివాలయం ముట్టడి సందర్భంగా దేవరకొండ ప్రాంతం నుంచి తరలి వెళ్తున్న జనసేన పార్టీ నాయకులను బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ రమావత్ నరసింహ నాయక్ మాజీ సర్పంచ్ పాత్లవత్ దస్రు నాయక్ అడ్డగించి ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది ఎన్ని అరెస్టులు చేసినా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ వాళ్లపై జరిగిన దాడులను మద్దతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపిటిసి రమావత్ నరసింహ నాయక్, దసురు నాయక్, విక్కీ రాథోడ్, లక్ పతి నాయక్, రాజు నాయక్, మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# డిస్కాన్ గవర్నర్ ప్రోగ్రాంలో ఉత్తమ అవార్డు ను తీసుకున్న వాసవి వనిత క్లబ్




✍ జయభేరి, దేవరకొండ :

ఈనెల 17 వ తేదీన డిస్కాన్ గవర్నర్ ప్రోగ్రాంలో ఉత్తమ అవార్డు ను తీసుకున్న వాసవి వనిత క్లబ్ దేవరకొండ గ్రేటర్ కి రావడం జరిగింది. దేవరకొండ వాసవి వనిత క్లబ్ చేసే సేవలకు గుర్తించి అవార్డు ఇచ్చినారు అని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తణుకునూరు విజయ తెలియజేసినారు. ఈ అవార్డు ప్రోగ్రాంలో పాల్గొన్నవారు ప్రోగ్రాం కోఆర్డినేటర్ లకుమారపు మల్లయ్య, ఐపీసీ గోవిందు కొండయ్య ఐపీసీ మాధవి, జోన్ చైర్మన్ నీల సంజీవ్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు నీల బిక్షమయ్య సూర్యాపేటలో జరిగినటు వంటిడిస్కాన్ ప్రోగ్రాం లో పాల్గొన్నారు.ఈ ప్రోగ్రాం లో ఉత్తమ అవార్డు గ్రహీత వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు దేవరకొండ గ్రేటర్ అధ్యక్షురాలు తొణుకునూరు విజయకు ఇవ్వడం జరిగింది సెక్రటరీ మంచికంటి పద్మ కోశాధికారి కుంచకూరి శిరీష ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు.

# విశాఖకు మహర్ధశ...




✍ జయభేరి, విశాఖపట్టణం, నవంబర్ 18 :

విశాఖ జిల్లాలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. పూడిమడకలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు ఈ నెల 29న ప్రధానితో శంకుస్థాపనకు సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. రూ.85 వేల కోట్ల పెట్టుబడితో 25 వేల మందికి ఉపాధి లభించే ఈ ప్రాజెక్టుతో విశాఖ పారిశ్రామిక ప్రతిష్ట మరింత పెరగనుంది. విశాఖను గ్రోత్ హబ్‌గా ప్రకటించిన కేంద్రం ఆ మేరకు కార్యాచరణను ప్రారంభించి, ముందుకు వెళ్తోంది. అదే రోజు రైల్వే జోన్‌కూ ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఆంధ్రా యూనివర్సిటీలో పబ్లిక్ మీటింగ్‌కు ఏర్పాట్లను ప్రారంభించనుంది రాష్ట్ర ప్రభుత్వం.విశాఖను వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా భావించి గ్రోత్ హబ్ సెంటర్‌గా ప్రకటించింది కేంద్రం. కేవలం ప్రకటనకు మాత్రమే పరిమితం అవ్వకుండా వచ్చే ఐదేళ్లలో విశాఖను శక్తివంతమైన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలు చేపట్టాలని నిర్ణయించింది నీతి అయోగ్. అందులో భాగంగానే ఒక భారీ ప్రాజెక్ట్‌కు రూపకల్పన జరిగింది. దాని ప్రతిబింబమే అచ్యుతాపురం మండలం పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు. గత ప్రభుత్వ హయంలోనే దీన్ని ఏర్పాటు చేయాలని భావించినా పలు కారణాలతో కార్యరూపంలోకి తేలేకపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాజెక్టు తిరిగి పట్టాలెక్కేందుకు సిద్ధమవుతోందిరూ.85 వేల కోట్ల పెట్టుబడితో నెలకొల్పనున్న ఈ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుకు ఈ నెల 29న ప్రధాని మోదీతో శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి దొరకనుంది. 2032 నాటికి ఈ ప్లాంట్ నుంచి 60 గిగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. ఈ ప్రాజెక్టు నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్తులో అధిక భాగం రాష్ట్ర అవసరాలకు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఇందులో 50 శాతం వాటాను ఏపీజెన్కోతో పెట్టించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఎన్టీపీసీ, జెన్కోల సంయుక్త భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతోంది.ఇదే పర్యటనలో ప్రధానితో విశాఖ రైల్వేజోన్‌కు కూడా శంకుస్థాపన చేయించాలన్న ప్రణాళిక కూడా ఉంది. అయితే వాల్తేరు డివిజన్‌పై మరికొంత స్పష్టత రావల్సి ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం అధికారులు దానిపై దృష్టి సారించారు. మరోవైపు ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో భారీ స్థాయిలో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గ ఏర్పాట్లను ప్రారంభించింది.

# అమరావతి కోసం అదిరిపోయే ప్లాన్

✍ జయభేరి, విజయవాడ, నవంబర్ 18:




ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని వేరే లెవల్‌కు తీసుకెళ్లాలని ప్రభుత్వం ప్లాన్ రెడీ చేస్తోంది. చుట్టుపక్కల ఉన్న నగరాలను కలుపుకొని దీన్ని మెగా సిటీగా రూపకల్పన చేయాలని భావిస్తోంది. కొత్త రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్ మతిపోయేలా చేస్తోంది. కోటి మంది జనాభాతో ప్రపంచంలోనే టాప్ మెగా సిటీగా తీర్చిదిద్దాలని స్కెచ్ వేస్తోంది ప్రభుత్వం. అందుకు తగ్గట్టుగానే ప్రతిపాదనలు రెడీ చేసింది. అమరావతితోపాటు విజయవాడ, గుంటూరు, మంగళగిరిని కూడా వేరే లెవల్‌క తీసుకెళ్లాలని సీఆర్డీఏను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాజధాని పరిధిలో 217 చదరపు కిలోమీటర్ల పరిధిలోనే ఉన్నప్పటికీ దాని ఎఫెక్ట్‌తో జరిగే అభివృద్ధిని మాత్రం మిగతా మూడు నగరాలకు వ్యాప్తి చెందేలా చూస్తున్నారు. అందుకోసం ఈ నగరాల్లో ప్రత్యేకంగా తీర్చిదిద్దే పనికి శ్రీకారం చుట్టబోతోంది. రాజధానిగా అమరావతి అభివృద్ధి చేస్తే... లాజిస్టిక్ హబ్‌గా మంగళగిరిని తీర్చిదిద్దనున్నారు.

ఎడ్యుకేషన్ హబ్ గుంటూరు మార్చబోతున్నారు. విజయవాడను వాణిజ్య కేంద్రంగా తయారు తయారు చేయనున్నారు. ఇలా నాలుగు సిటీలతో అమరావతిని ప్రపంచంలోనే నెంబవర్ వన్ సిటీల జాబితాలో ఉంచబోతున్నారు. ఇప్పటికే గుంటూరు ఎడ్యుకేషన్‌కు కేంద్రబిందువుగా ఉంది. దీన్నే అవకాశంగా మార్చుకుంటున్న ప్రభుత్వం ఆధునిక ప్రపంచానికి కావాల్సిన వసతులు, విద్య కోర్సులు, ఇతర ఇనిస్టిట్యూట్‌లను అక్కడ ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ ఇప్పటికే ఆటో, వాణిజ్యం పరంగా ముందంజలో ఉంది. దీన్ని మరింతంగా తీర్చిదిద్దబోతున్నారు. అమరావతి అబివృద్ధి కోసం ప్రపంచ బ్యాంక్ నిధులు సాయం చేస్తోంది. త్వరలోనే ఈ నిధులు రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో పడనున్నాయి. ఒక్కసారి నిధులు పడిన వెంటనే అమరావతి పనులు ఊపందుకోనున్నాయి.

అమరావతితోపాటు గుంటూరు, విజయవాడ, మంగళగిరిని డెవలప్ చేయనున్నారు. ఈ నగరాల్లో ఉన్న నూజివీడు, తెనాలి, గుడివాడ లాంటి ప్రాంతాలను ప్రత్యేక కేంద్రాలుగా డెవలప్ చేయనున్నారు. ప్రత్యేక విమానాశ్రయాలు, ఇన్నర్, అవుటర్ రోడ్డులు, బైపాస్‌లు, ఏర్పాటు చేస్తారు. అసలు రాజధాని ప్రాంతానికి అన్ని ప్రాంతాల నుంచి త్వరగా చేరుకునే రవాణా వ్యవస్థలు అభివృద్ధి చేస్తారు. అమరావతి ప్రాంతంతోపాటు రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింతగా మెరుగుపడేందుకు ఇటీవల కేంద్రం ప్రకటించిన రైల్వే వ్యవస్థ, అవుటర్ రింగ్‌రోడ్డు సహాయపడబోతోంది. వీటికి తోడు సూపర్ పాస్ట్ కారిడార్లు కూడా నిర్మించాలని కూడా ప్రభుత్వ ఆలోచిస్తోంది. వీటితోపాటు ఈ నాలుగు నగరాల్లో లేటెస్ట్ టెక్నాలజీని విస్తృతంగా వాడుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో ఎంత జనాభా పెరిగినా సమస్యలు రాకుండా ఉండేలా, ట్రాఫిక్ జంజాటం లేకుండా ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే రోడ్లు అన్నింటినీ అనుసంధానిస్తూ పటిష్టమైన రోడ్లు వేసేందుకు డీపీఆర్ రూపకల్పనకు కన్సల్టెన్సీలను సీఆర్‌డీఏ ఆహ్వానించింది. ఇన్నర్ రింగ్ రోడ్డు ఆధ్యయనానికి కూడా కన్సల్టెన్సీలను పిలిచారు. ఇప్పటికే చాలా కంపెనీలు దీని కోసం పోటీ పడుతున్నాయి. సోమవారం ఈ డీపీఆర్ టెండర్లు పరిశీలించి నిర్ణయం తీసుకోనుంది. ఒకసారి టెండర్లు ఖరారు అయిన తర్వాత రెండు నెలల్లో పనులు ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయనున్నారు.

# శ్రీ భమరాంభిక మల్లికార్జున స్వామి దేవాలయ నూతన పాలక వర్గ ఎన్నిక

■ అధ్యక్షులుగా పానుగంటి మల్లయ్య

✍ జయభేరి, దేవరకొండ :



దేవరకొండ నందీశ్వర నగర్ శ్రీ భమరాంభిక మల్లికార్జున స్వామి దేవాలయ నూతన పాలక వర్గానికి సోమవారం నిర్వహణ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో జరిగిన నూతన పాలకవర్గ ఎన్నికలలో అధ్యక్షులుగా పానుగంటి మల్లయ్య, కార్యదర్శిగా శీలా వెంకన్న, కోశాధికారిగా ఇమ్మడి భద్రయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వాహక కమిటీ నూతనంగా ఎన్నికైన పాలక సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, దొడ్డి వెంకటేశ్వర్లు, కర్నాటి పురుషోత్తం, గోవిందు శ్రీనివాసులు,దాచేపల్లి ధనయ్య, నీల బుచ్చయ్య, భీష్మచారి, ఊరుకొండ సత్యనారాయణ, రాజు, దామెర కుమార్ , బొడ్డుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక



✍ జయభేరి, గజ్వేల్, నవంబర్ 18:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ గీతాంజలి పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న జోయల్ శ్యామ్ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగిందిని. ఇటీవల నాగోల్ లో జరిగిన సెపక్ తక్రా అండర్ 19 టోర్నమెంట్లో అత్యున్నత ప్రదర్శన ప్రదర్శించి జాతీయస్థాయిలో ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పిఈటీ శివరంజని మాట్లాడుతూ జోయల్ శ్యామ్ సెపక్ తక్రా క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఏదో ఒక క్రీడలో రాణించి దేశానికి వారి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు.

# రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మిస్సింగ్

✍ జయభేరి, గజ్వేల్, నవంబర్ 18:

సోక్కం సురేష్, తండ్రి నర్సింలు, నివాసం: ముట్రాజ్పల్లి గ్రామము, గజ్వేల్, మండలము, సిద్దిపేట జిల్లా. నా ఆస్తి దస్తావేజులు ఎక్కడో పోయినాయి. నా ఆస్తి గ్రామము ముట్రాజ్ పల్లి గ్రామము, గజ్వేల్ మండలము, సిద్దిపేట జిల్లాలో గల సర్వే నెం. 986 లో 240 చ.గ గల ప్లాట్ ఉన్నది. ఈ ప్లాట్ దస్తావేజు నెం.388/2019. ఈ దస్తావేజు ముట్రాజ్పల్లి నుండి గజ్వేల్ వస్తుండగా ఈ నెల 10 న పోయినది. దయచేసి ఎవరికైనా దొరికినచో నాకు ఇవ్వగలరు. సోక్కం సురేష్, సెల్: 99497 05771 ఫోన్ చేయగలరు.

# మందుబాబులకు జరిమానా

✍ జయభేరి, గజ్వేల్, నవంబర్ 18:

మద్యం సేవించి పట్టుబడిన 33 మందికి జరిమానా విధిస్తూ గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక తీర్పును వెల్లడించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని చౌరస్తాలో ఇటీవల నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ టెస్టుల్లో 33 మంది పట్టుబడ్డారు. గజ్వేల్ కోర్టులో హాజరు పరచగా విచారణ జరిపిన న్యాయమూర్తి ప్రియాంక మందుబాబులకు రూ.25,000 జరిమానా విధించినట్లు తెలిపారు.

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా..

■ కాంగ్రెస్ నిరంకుశ పాలనలో సామాన్యుల స్వేచ్ఛను హరిస్తున్న పోలీసులు జరుపుల లోక్య నాయక్

✍ జయభేరి, దేవరకొండ :



లగచర్ల గ్రామ ప్రజల మీద కర్కశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన మీద, సోకాల్డ్ ప్రజాపాలన మీద ప్రజల తిరుగుబాటు ప్రారంభం అయ్యింది. మా భూముల మాకు కావాలని ఆ ప్రాంత ప్రజలు కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పిలిచి మాట్లాడటం లేదు. గూండాలతో, పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఓటు వేసి గెలిపిస్తే బాగుపడతాం అని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొట్టారు. కట్టుబట్టలతో ఊళ్లు వదిలి పారిపోయేలా చేసినవు ప్రజా తిరుగుబాటు నుంచి తప్పించుకోలేరు. చివరకు సొంత నియోజకవర్గంలో భూముల కోసం గిరిజనులు పోరాడితే దీని వెనుక బీఆర్ఎస్ కుట్ర ఉందంటరు. అమాయక గిరిజన రైతులను అరెస్టులు చేయడం సరికాదు. మా భూమి మాకు కావాలి అని పోరాటం చేస్తే వేధిస్తరా.. ఇదేం ప్రజాస్వామ్యం. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం ఇస్తున్న అని చెప్పినవు. ఇదేనా మీరు చేసే పాలన? ఇదేనా ప్రజాపాలన? నిన్ను గద్దె దించడం మాత్రం ప్రజలు మరిచిపోరు. నీ ప్రాధాన్యం అదానీ, నీ ప్రాధాన్యం నీ అల్లుల్లు దళిత, గిరిజన, పేదల పక్షాన మేం పోరాటం చేస్తం. బీఆర్ఎస్ పార్టీ నిలబడుతది. బడా ఫార్మా కంపెనీల మీద, నీ అల్లుడి మీద ప్రేమ ఉంది తప్ప రైతులు, గిరిజనుల మీద లేదు. బిఆర్ఎస్ సినియర్ నాయకులు, సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర అద్యక్షులు జర్పుల లోక్య నాయక్.




# బర్త్ డే స్పెషల్.. గూస్‌బంప్స్ తెప్పిస్తోన్న టీజర్


తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది నయనతార. డెబ్యూ డైరెక్టర్ సెంథిల్ నల్లసామి దర్శకత్వంలో నయనతార నటిస్తోన్న తాజా చిత్రం Rakkayie. నయనతారకు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ ఈ మూవీ టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. నయనతార ఏడుస్తున్న పిల్లవాడికి పాలు తాగించి.. మరోవైపు వీరనారిగా రెండు చేతుల్లో ఆయుధాలు పట్టి సమరంలో పాల్గొంటున్న విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీని డ్రమ్ స్టిక్స్ ప్రొడక్షన్స్, మూవీ వెర్సె ఇండియా సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి గోవింద్ వసంత సంగీతం అందిస్తున్నాడు. త్వరలోనే షూటింగ్, ఇతర వివరాలపై క్లారిటీ రానుంది.



# రహస్యాల సత్యభామ..

"నేను హైదరాబాద్‌లోనే పుట్టాను. ఇక్కడే ఇంజనీరింగ్ చేశాను. కార్పొరేట్ జాబ్ కూడా చేశాను. తర్వాత మిస్ ఇండియా టైటిల్ గెలిచాను. మిస్ వరల్డ్ పోటీల్లో ఇండియాను రిప్రజెంట్ చేశాను. ఆ తర్వాత మూవీ వర్క్ షాప్‌కి వెళ్లాను. అక్కడే యాక్టింగ్‌పై ఇష్టం మొదలైంది. కాన్ఫిడెంట్ పెరిగింది. కొన్ని ఆడిషన్స్ కూడా ఇచ్చాను. అలా 'దేవకీనందన వాసుదేవ'లో హీరోయిన్‌గా ఎంపికయ్యాను. నా తెలుగు ఎంట్రీ ఇలాంటి మంచి సినిమాతో కావడం చాలా ఆనందంగా ఉంది' అని మానస వారణాసి అన్నారు. మహేశ్‌బాబు మేనల్లుడు గల్లా అశోక్ సరసన ఆమె నటించిన చిత్రం 'దేవకీ నందన వాసుదేవ'. దర్శకుడు ప్రశాంత్‌వర్మ కథతో, అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఈ నెల 22న విడుదల కానుంది. మానస వారణాసి సోమవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు. ఇదొక కమర్షియల్ డివైన్ థ్రిల్లర్. తొలి సినిమాకే ఇలాంటి కథ, క్యారెక్టర్ దొరకడం నిజంగా అదృష్టం. ఇందులో నా పాత్ర పేరు సత్యభామ. విజయ నగరం అమ్మాయిని. లవబుల్, మిస్టీరియస్ గర్ల్. కథలో నాది చాలా బలమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర చేశాను. అశోక్ చాలా ప్రొఫెషనల్. అతనికి సినిమా అంటే పాషన్. సెట్స్‌లో ప్రతి విషయాన్నీ షేర్ చేసుకునేవారు' అని తెలిపింది. భీమ్స్ సంగీతం సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని, బాలకృష్ణ సోమినేని చాలా పాషనేట్ ప్రొడ్యూసర్ అని మానస వారణాసి చెప్పారు.






# మట్కా ఊహించని షాక్..!

టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ కాంపౌండ్ నుంచి పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన చిత్రం మట్కా. పలాస 1978 ఫేం డైరెక్టర్ కరుణ కుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో భారీ అంచనాల మధ్య నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదలైంది. అయితే వరుణ్ తేజ్ పర్‌ఫార్మెన్స్ పరంగా అదరగొట్టినా.. కథనం బెడిసి కొట్టడంతో బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఇప్పటికే సినిమాను చాలా థియేటర్లలో నుంచి తీసేయగా.. తెలుగు రాష్ట్రాల్లో చాలా థియేటర్లలో ఆక్యుపెన్సీ 20 శాతంలోపే నమోదైనట్టు టాలీవుడ్ సర్కిల్ టాక్. వరుణ్ తేజ్‌కు మరో ఫ్లాప్ రావడంతో.. స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇచ్చే సినిమాతో రావాలని అంటున్నారు మూవీ లవర్స్. ఈ మూవీలో అజయ్ ఘోష్, బొమ్మాళి రవిశంకర్ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించారు. పాన్ ఇండియా కథాంశంతో వస్తోన్న ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

# మిస్టర్ బచ్చన్ వచ్చేస్తున్నాడు..

టాలీవుడ్ యాక్టర్ రవితేజ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం మిస్టర్ బచ్చన్. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించాడు. భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ మూవీ భారీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది.
కాగా ఓటీటీలో కూడా విడుదలైన మిస్టర్ బచ్చన్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ కానుంది. ఈ చిత్రం నవంబర్ 24 ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్టార్ మా ఛానెల్‌లో సందడి చేయనుంది. కొన్ని సినిమాలు థియేటర్లలో డిజాస్టర్ టాక్ తెచ్చుకున్నప్పటికీ టీవీల్లో మాత్రం సూపర్ రేటింగ్ నమోదు చేశాయని తెలిసిందే. ఈ నేపథ్యంలో మరి థియేటర్లు, ఓటీటీలో డీలా పడిపోయిన మిస్టర్ బచ్చన్ మరి టీవీ ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన రాబట్టుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. మిస్టర్ బచ్చన్ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందించాడు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com